# దళితులు ఏకమైతేనే మళ్లీ సీఎం జగన్




- ఈనెల 30న జరగనున్న ఎస్సీ--ఎస్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేద్దాం:
- ఆంజనేయులు పిలుపు



**నార్పల మేజర్ న్యూస్ :** సింగనమల నియోజకవర్గం నార్పల మండలం బీపప్పూరు, గూగూడు గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో శనివారం సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలకు మండల కన్వీనర్ ప్రభుదాసు అధ్యక్షత వహించగా రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వై.స్. జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా అవ్వాలంటే దళితులు పెద్దఎత్తున ఏకమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సింగనమల నియోజకవర్గంలో పార్టీ బలపడితే రాష్ట్రంలో కూడా వైఎస్సార్సీపీ మరింత బలపడుతుందని పేర్కొన్నారు.

రానున్న 2029 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే సింగనమల నియోజకవర్గంలో సాకే శైలజానాథ్ ఎమ్మెల్యేగా గెలవాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యకర్తలు ఈ రోజు నుంచే శక్తివంచన లేకుండా పార్టీ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.

నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ... మాజీ మంత్రి, సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని తాడిపత్రి రోడ్డులో ఉన్న ఏఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎస్సీ, ఎస్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం, జిల్లా స్థాయి నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై దాడులు పెరిగాయని ఆరోపించారు. ఈ దాడులను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఖండిస్తూ బాధితులకు అండగా నిలుస్తుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఐక్యంగా ఉండి పార్టీని బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి మిద్దె కుళ్ళయప్ప, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి సాకే రామాంజనేయులు, నార్పల మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రభుదాస్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అంజనామూర్తి, పుట్లూరు సూర్యనారాయణ, బీపప్పూరు గ్రామ అధ్యక్షుడు సంజీవరాయుడు, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నారాయణస్వామి, శోధనపల్లి సూర్యనారాయణ, బండ్లపల్లి ఆదినారాయణ, గుంజేపల్లి వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు

## మర్రికుంట లైన్ తండా వాసులు సిపిఐ(ఎం) పార్టీలో చేరిక..



**మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మార్చి 14 చట్టం న్యూస్ :** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని మర్రికుంట లైన్ తండా వాసులు సిపిఎం పార్టీ కష్టజీవులు కార్మికుల కూలీల రైతుల పక్షాన నిర్వహిస్తున్న పోరాటాలకు ఆకర్షితులై ఈరోజు సిపిఎం పార్టీ సభ్యులు చేట్టబోయిన యాకయ్య సిపిఎం పార్టీ మండల నాయకులు జల్లే జయరాజు ఆధ్వర్యంలో సిపిఎం పార్టీలో చేరిన సందర్భంగా జయరాజ్ పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించినారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు జల్లే జయరాజు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు రైతులకు ప్రజలకు అండగా విలువల్సింది పోయి బడా పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక చట్టాలను అనుకూలంగా మారుస్తూ కార్మిక హక్కులను కాలరాస్తుందని 8 గంటల పని దినాన్ని 12 గంటలు పెంచి కార్మికుల శ్రమదోపిడికి గురి చేస్తుందని 12 గంటల పనికినాన్ని 8 గంటలకు కొనసాగించాలని కార్మికులకు నష్టం చేయకుర్చే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని రైతుల మోటార్లకు మీటర్లు విధించే విధానాన్ని విరమించుకోవాలని రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని గృహ వినియోగ ఎల్పిజి సిలిండర్ పై పెంచిన ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలోని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేదని రెండున్నర సంవత్సరాలుగా పింఛన్ కోసం ఎదురుచూస్తున్న వితంతు వికలాంగుల వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలని పెన్షన్లు పెంచి ఇస్తామనీ చెప్పి ఇప్పటివరకు టెన్షన్లు పెంచలేదని తక్షణమే పెన్షన్లు పెంచి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. రాబోయే కాలంలో గ్రామాలలో స్థానిక సమస్యలపై ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ సిపిఎం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీలో చేరినవారిలో గుగులోతు నరేష్ (శివ) గుగులోతు మంగీలాల్ గుగులోతు రాంసింగ్ రాజమ్మ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ హయాంలోనే మరిపెడ అభివృద్ధికి చేరువవుతుంది

**మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి**



**మహబూబాబాద్ జిల్లా మరిపెడ, మార్చి 14, చట్టం న్యూస్, :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణం కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధికి చేరువవుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి అన్నారు శనివారం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 12,10 వ వార్డులలో వార్డు సభ్యులు, మున్సిపల్ అధికారులతో కలసి చైర్ పర్సన్ పర్యటించి, పారిశుద్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయంలోనే మరిపెడ అభివృద్ధికి చేరువవుతుందని తెలిపారు.కొనసాగుతున్న అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు.వార్డులలో చేపట్టాల్సిన పారిశుధ్య పనులను కాలనీల వాసులతో కలసి పరిశీలించారు.మరిపెడ లోని సంక్షేమ వసతి గృహాల నిర్వహణ తీరుపై వార్డెన్ లను అడిగి తెలుసుకొని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు.తడి చెత్త, పొడిచెత్త., పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం వార్డులలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ గృహాలను పరిశీలించి, తొందరగా పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి,వార్డు కౌన్సిలర్లు గంట్ల గౌతమ్ రెడ్డి ,జాటోతు సురేష్, మెరుగు రాము, ఇస్లావత్ తిరుపతి, బేబీ రవి,పట్టణ పార్టీ అధ్యక్షుడు తాజోద్దీన్, గంధసిరి బిక్షపతి ,షేక్ అజీజ్, అప్సర్,అలవాల ఉపేందర్ ప్రజాపతి, నరేష్ రెడ్డి, ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ రవికాంత్, తమన బోయిన ఉమేష్ బానోత్ చీనా,లచ్చిరామ్,బాల్య, పరశురామ్ గుండ గాని నరేష్, గంధసిరి కళ్యాణ్, పాల్గొన్నారు.

## ఎన్‌టీఆర్ ట్రస్ట్ 29వ వార్షికోత్సవం సందర్భంగా వెంకట్ వకుల ఫౌండేషన్ చైర్మన్ వెంకట నరసానాయుడు గారికి అభినందన సన్మానం...



**నార్పల, మార్చి 14, (చట్టం) న్యూస్ :** ఎన్టీఆర్ ట్రస్ట్ 29వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్‌పర్సన్ నారా భువనేశ్వరి ప్రముఖ సామాజిక సేవకుడు వెంకట్ వకుల ఫౌండేషన్ చైర్మన్ వెంకట్ వకుళ ఫౌండేషన్ గారిని సమాజ సేవలో ఆయన చూపుతున్న విశిష్ట కృషికి అభినందించి సన్మానించారు. స్వచ్ఛందంగా రక్తదాన కార్యక్రమాలు, పేద మరియు వెనుకబడిన విద్యార్థులకు విద్యా సహాయం, కోవిడ్ సమయంలో చేసిన సేవా కార్యక్రమాలు, అలాగే పేదల ఉన్నతి కోసం నిరంతరం చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి వెంకట్ వకుళ ఫౌండేషన్ చైర్మన్ అలం వెంకట నరసానాయుడు ను సత్కరించారు.

ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ, సమాజ సేవను ధ్యేయంగా తీసుకుని పనిచేస్తున్న వ్యక్తి వెంకట్ వకుళ ఫౌండేషన్ చైర్మన్ అలం వెంకట నరసానాయుడు వంటి వ్యక్తులు సమాజానికి ఆదర్శమని తెలిపారు. ముఖ్యంగా కోవిడ్ సంక్షోభ సమయంలో ప్రజలకు సహాయం చేయడం, రక్తదానంపై అవగాహన పెంచడం వంటికార్యక్రమాలు ఎంతో ప్రశంసనీయమని అన్నారు.

సమాజంలో సేవా భావాన్ని పెంపొందించే వ్యక్తులను ప్రోత్సహించడం ఎన్టీఆర్ ట్రస్ట్ ముఖ్య లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్ పర్సన్ రాజేంద్ర కుమార్ ఐ పి ఎస్, సీఈఓ అడసుమలి గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అక్షయ స్కూల్ గ్రాడ్యుయేషన్ వేడుకలు



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మార్చి 14,( చట్టం బ్యూరో) :** చొప్పదండి మండలం అర్నకొండ గ్రామంలోని ఉమా మహేశ్వర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అక్షయ పాఠశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. సత్తు మల్లేష్ గారు... ఈ సందర్భంగా చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో పాల్గొని వారికి అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు భవిష్యత్తులో మంచి చదువులతో ముందుకు వెళ్లి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. చిన్నారుల కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఈ క్రమంలో ట్రస్మా తెలంగాణ రాష్ట్ర అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు , అక్షయ పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ తమ్ముడి కనకరాజు శ్రీమతి గారుఅర్నకొండ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పారడైజ్ పవర్ కిడ్స్ గ్రాడ్యుయేషన్ వేడుకలు



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మార్చి 14,( చట్టం బ్యూరో) :** శనివారం రోజున కరీంనగర్ కొత్తపల్లి లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (జదీూజు) వేదికగా పారడైజ్ పవర్ కిడ్స్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సెయింట్ జార్జ్-జదీూజు మరియు ప్యారడైజ్ విద్యాసంస్థల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించారు. తదుపరి కార్యక్రమాలను వీక్షించి విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడినటువంటి చదువు అందిస్తున్నారని, అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు అని తెలుపుతూ తల్లిదండ్రులు పిల్లలని మొబైల్స్ కు దూరంగా ఉంచాలని కోరారు.

తదుపరి యూ.కే.జీ. విద్యార్థులకు గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది అని ఇంచార్జ్ సంధ్య గారు తెలిపారు.

## వివాహా వేడుకకి హాజరై - పట్టువస్త్రాల బహుకరణ

**గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరులి**



**మహబూబాబాద్ జిల్లా/ కేసముద్రం మార్చి 14 చట్టం న్యూస్ :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు మంద అఖిల్ చెల్లెలు,మంజుల - సధానందం కూతురు సుష్మ - అనుదీప్ ల వివాహం ఉప్పరపల్లి తమ స్వగృహం లో జరుగగా ఇట్టి వివాహానికి కుటుంబ సభ్యులగా భావిస్తున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మయ్య గౌడ్ చిలువేరు నూతన వధూవరులకు, పట్టు వస్త్రాలు బహుకరించి నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖ, సంతోషాలతో ఆనందంగా గడాలిపాలని ఆశీర్వధించారు.. ఈ వివాహ వేడుకలో సమ్మిగౌడ్ తో పాటు బిర్రు వెంకన్న,అన్నెపాక వెంకన్న, మంద సాయిబాబా, రిపోర్టర్ రవిచంద్ర, మంద ప్రవీణ్, అఖిల్,పలుస రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మార్చి 14,( చట్టం బ్యూరో ) :** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సప్తగిరి కాలనీ ప్రభుత్వ పాఠశాల వద్ద పదవ తరగతి విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లను సప్తగిరి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి లైన్స్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు గడప కోటేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టం సాహితీ లోకం 95814 19999

### "ప్రపంచ శాంతికి" చిహ్నం... "శ్రీ పరాభవ"నామ ఉగాది ఉత్సవం

రణభేరి మ్రోగుతున్న వేళ...
రక్తం ఏరులై పారుతున్న వేళ
ధరణి గుండెలు దద్దరిల్లుతున్న వేళ...
రానే వచ్చింది "శ్రీ పరాభవ" నామ...
తెలుగు సంవత్సర ఉగాది ఉత్సవం
పొంగే ఆశల పొదరిల్లులా..!

డ్రోన్ మిస్సైల్ల అగ్నిజ్వాలల్లో
మాడిపోతున్న మానవత్వానికి
"శాంతి కంచుకోట"ను స్థాపించగా
రానే వచ్చింది "శ్రీ పరాభవ" నామ..
తెలుగు సంవత్సర ఉగాది ఉత్సవం
అలరించే అందాల హరివిల్లులా..!

విద్వేషపు విషవాయువుల మధ్య
ఊపిరాడక తపిస్తున్న లోకానికి
"ప్రేమను ప్రాణవాయువు"ను పంచగా
రానే వచ్చింది "శ్రీ పరాభవ"నామ...
తెలుగు సంవత్సర ఉగాది ఉత్సవం
విందు వినోదాల విరిజల్లులా...!

పరాభవమంటే పరాజయం కాదు...
అది అశాంతికి పరాభవం...
అసూయా ద్వేషాలకు పరాభవం...
అగ్రరాజ్య యుద్ధకాంక్షకు పరాభవం..!

షడ్రుచుల పచ్చడిలో
వేపపువ్వంటి
యుద్ధపు చేదును మింగి
బెల్లం తీపంటి...
రేపటి శాంతి
సౌఖ్యాలను పంచగా
కొండంత ఆశతో
గుండెనిండా ధైర్యంతో...!

యుద్ధ మేఘాలను...
చీల్చుకుంటూ సూర్యకిరణంలా...
రానే వచ్చింది "శ్రీ పరాభవ నామ"
తెలుగు సంవత్సర ఉగాది ఉత్సవం
యుద్ధగాయాల్ని మాన్పే వైద్యునిగా...
శాంతిని అందించే శాంతికపోతంలా..!

కష్టాలను కన్నీళ్ళని తొలిగించి...
చీకటి కమ్మిన జీవితాల్లో వెన్నెల
వెలుగుల్ని నింపి...ప్రశాంతతను
చిరునవ్వుల సిరిసంపదలను...
భోగభాగ్యాలను శాంతిసౌభాగ్యాలను..!

ఆయురారోగ్య అష్టైశ్వర్యాలను...
ప్రసాదించే శ్రీ "పరాభవ"నామ...
తెలుగు సంవత్సర ఉగాది ఉత్సవానికి..!
పలుకుదాం...పలుకుదాం...
స్వాగతం...సుస్వాగతం...ఘనస్వాగతం.

రచన
కవి రత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్



## చట్టం సాహితీ లోకం 95814 19999



### గురువర్యులకు వందనాలు..వందనాలు

మాతృదేవోభవ పితృదేవోభవ
ఆచార్య దేవోభవ..
గురు బ్రహ్మ గురు విష్ణు

గురు సాక్షాత్ పరబ్రహ్మ
తస్మైశ్రీ గురువేనమః
వందనాలు ..వందనాలు

ఓ గురువులారా..ఓ ఆచార్యలారా
మము నడిపించిన మహాత్ములారా
మమ్మలను ధీవించండి ..ఆశ్వీరదించండి

మాకుచక్కని చదువులు నేర్పినారు
మా అభివృద్ధికై అహర్నిశలు శ్రమించారు
మా వెన్నంటి నడిచారు

మా తోడునీడగా నిలిచారు
ఏమిచ్చి తీర్చుకోము మీ ఋణం
ఏమిచ్చి తీర్చుకోము మీ ఋణం

కొవ్వొత్తిలా కరుగుతూ
మా కొరకు త్యాగం చేసిన త్యాగశీలురు మీరు
అజ్ఞానాంధకారం లో వున్న మమ్మల్లనూ

విజ్ఞాన వైపు మళ్ళించారు
తిమిరంపై సమర సింహనాదం చేయించారు
ఓ త్యాగధనులారా..ఓ త్యాగధనులారా

మా తప్పు ఒప్పులు మన్నించండి
మా చదువు సంధ్యలు మీవేనండి
మా ఆటపాటలతో అలరించండి

మా నడక నడత మీవేనండి
మా తనువంతా మీరేనండి
మా తోడునీడ మీరండి

మీ లాలిన్యం లలిత సుగుణజాలం
మీ ఆదర్శాలు అనంతం
మీ నడక మాకు ఆదర్శం ...

మీ నడవడిక నవనీతం
మీ నడత అపురూపం
మీ నడవడిక అజరామరం ...


వందనాలు వందనాలు
మల్లెల మాలలు
అభినందన చందనాలు

రచయితలు:-
పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు
వేంకట నారాయణ పరిమి సహకారంతో
జి.ప.ఉ.పా.గుడిబండ
కోదాడ 98484 32533.

----------



## చట్టం సాహితీ లోకం 95814 19999




### వినియోగదారులారా నీ హక్కు తెలుసుకో..!



కొనే ప్రతి వస్తువులో
ధనం వెచ్చించే ప్రతి సరుకులో
గుండు పిన్ను దగ్గర నుండి
ఖరీదైన కారు వరకు
అన్నీ నాణ్యత గలవి
మెరుగైనవి
మన్నికైనవి అందుకోవడం నీ హక్కు.
నీ హక్కును తెలుసుకో
ప్రతి వస్తువు వాడకంలో
వినియోగించే దశలో
తుది గడువును పరిశీలించు
జాగ్రత్తగా గమనించు
నిదానంగా విశ్లేషించు
తప్పుంటే తిరస్కరించు.
ఎవరైనా బెదిరిస్తే
నీ హక్కును తుంచాలని చూస్తే
అనవసరంగా దూసిస్తే
చట్టం రక్షణలో
న్యాయ సంరక్షణ లో
విజయం నీదే
మంచి వస్తువును తీసుకో
నీ బాధ్యత తెలుసుకో.

డా. యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం.

## చట్టం సాహితీ లోకం 95814 19999

### నీకొండకు నీవే రప్పించుకో



నీ దరికి రాలేను నిన్ను సేవించలేను
కాదనక మొరాలించు కరివరద గరుడగమన

కొండలలో నెలకొంటివి కొండలెక్కి రాలేను
కొండగుండెలో నవనీతం కొలువై యుందేమొ
మెండుదేవతలు కొండ మేనిలోన కొలువైనరు
నిండు మనసుతో నిరతము నిన్నే సేవిస్తున్నరు

నీవనగ నిజమందురు నన్ని భూతముల నీవే
నీవన్నిట నెలకొంటివి నిజము నిరూపించితివి
బ్రోవగ భక్తుల కంటికి రెప్పవోలె దాపుంటివి
అవనితల తల్లులుగా గన ననఘుడవై దోతువు

ఆచారము సత్యమం దంతర్యామిగ నుందువు
నీచోచ్చాంతరమేది నినుభజించ తోడుందువు
శుచితృణము పత్రమైన సమర్పింప హర్షింతువు
అచలాత్మ స్థితుడ వాద్యంత మంతయును నీవే

ప్రారబ్ధపు క్రమగతితో జీవకోటి ప్రవర్తనము
భారమెద్దులా మోయు దేహవాహనము జీవుడు
దారిజూపి నీ దారికి తరలించుట నీ భారము
తీరైనా ఆత్మలోనె పూర్ణత్వం నీ తత్వము

రచన::శంకర్ జీ డబ్బికార్
ఊరు:: ఇబ్రాహీంపట్నం రంగారెడ్డి
చరవాణి::9160297956

## చట్టం సాహితీ లోకం 95814 19999

### నిప్పుల కొలిమి




చెట్టుకి కాయలు ఉన్నప్పుడే
రాళ్ళ దెబ్బలు పడతాయి
నీలో సత్తా ఉన్నప్పుడే
అందరి చూపు నీవైపు ఉంటుంది
నీకు ప్రతిభా వంతుడు అయితేనే
సమాజం నోట్లో నానుతావు
నువ్వు పైస్థాయికి వెళ్ళినప్పుడే
అనుకోని విమర్శలు వస్తాయి
దారిన వెళ్ళే ప్రతి విమర్శని
పట్టించుకోవడం మానేసేయ్.

నీకు అవకాశం అనేది ప్రయత్నం
చేయడం ఎలాగో నేర్పిస్తుంది
అవసరం అనేది మనిషిని
పోరాటం వైపు నడిపిస్తుంది
అవమానం జరిగినప్పుడే
మనిషి విలువ తెలుస్తుంది
అనుమానం కలిగినప్పుడే
జాగ్రత్తగా ఎలా ఉండాలో
మనకు అవగతం అవుతుంది
నిప్పుల కొలిమిలో
సమ్మెట దెబ్బలు పడినప్పుడే
ముడి ఇనుము ఖడ్గం అవుతుంది.

రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు.
చరవాణి : 9866179385

## చట్టం సాహితీ లోకం 95814 19999

### చరమాంకం :



ఘడియా మెరిసే
అరగడియా
ప్రేమ కురిసే
జీవితం మూగిసే!
రోజంతా పంచలేరు
ప్రేమ క్షీరములు
ఈ లోక మానవులు..
వచ్చిపోతమంటారు కొందరు..
అలాకనిపించి పోతమంటారు మరికొందరు...
అంతసేపు ఉండలేమంటారు..
కొందరు
అరగంటే ఉండి పోతామంటారు మరికొందరు..
ఎన్ని జన్మలైనా నీకై వేచి ఉంటామంటారు కొందరు...
అంతకాలం
ఎదురు చూడలేను
వెంటనే విడాకులంటారు మరికొందరు...
పెళ్ళైదాకా
ఉండలేనంటారు కొందరు...
కననం అయ్యేదాకా చూడలేమంటారు
మరికొందరు...
ఘడియలు గడిచిపోతుంటాయి...!
రోజులు తెల్లవారుతుంటాయి...!
ముల్లులు మిగిలిపోతుంటాయి...!
తేదీలు మారిపోతుంటాయి...!
మనసులు గట్టి పడుతుంటాయి...!
మనుష్యులు మారిపోతుంటారు...!
జీవితాలు ఆరిపోతుంటాయి..!
గడియారాలు
రోజులతరబడి తిరుగుతూనే ఉంటాయి...
మనుష్యులు చూస్తూనే ఉండిపోతారు..
ధనం కరిగిపోతుంది..
ఆరోగ్యం క్షీణిస్తుంది...
బంధువులు గుర్తుకొస్తారు
బంధాలల్లుకుంటాయి..
మంచం విస్కుతుంది బ్రతకాలనిపిస్తోంది...
భవిష్యత్ సహకరించదు.. పాపకర్మలు వెంటాడుతుంటాయి..
చచ్చిపో అంటుంది మనసు...
ఆత్మహత్య నీదైతే...
నరకమంటాయి
ఆధ్యాత్మిక గ్రంథాలు...
దేవుడా! నువ్వు పిలిస్తే
అనుమానం నీవ్విర్తి చేసుకుంటమంటారు..
అక్కటా...!
ఇక్కడ ఎవ్వరూ..
దిక్కులేరు మాకు ...
అక్కడ నువ్వైనా అస్సలున్నావా....!
ఇక సెలవు ప్రభువు
అంటారువీరు...
యిక్కోంత కాలంవుంది..
"కర్మ అనుభవించంటాడు" భగవంతుడు...
కోరుకున్న మరణం రాదు...
ఉన్న అన్నం దొరకదు...?
పండించలేను పంటను...
దొరకవు ఔషధాలుత్తిగా...
అందుకే
మార్పు
చెందు "ఇప్పుడైనా?
ఏదీ శాశ్వతం కాదు...
ఈ లోకాన...
"నీ సత్ర్పవర్తన "
మాత్రమే...
ఈ లోకంలో మిగిలిపోతుంది...
ఏదీ రాదు నీతో...
" నీ సుగుణాలే "
మిగిలిపోతాయిక్కడ...
"అందుకే నువ్వు పుట్టావు ఇక్కడ"

డాక్టర్.కందులు సుధాకర్
సేవారత్న ఖమ్మం జిల్లా
9390708322.



## చట్టం సాహితీ లోకం 95814 19999

### రెపరెపలాడే రెక్కల బాల్యం.



బాల్యం చాలా అపురూపమైనది. అద్భుతమైనది.
అంతకన్నా ఎక్కువగా చైతన్యవంతం ,ఆనందమైనది కూడా.
మనం ఎంత కోరుకున్న బాల్యం మాత్రం తిరిగిరాదు.
పిల్లల లోకం చాలా చిన్నది. కానీ వింతలు విశేషాలతో కూడినది.
ఒకసారి వారి లోకంలో అడుగిడి అనుభవిస్తే తప్పు అర్థం కాదు కూడా.
కనపడని రెక్కలు బాల్యంలో ఎగిరిస్తాయి ,గెంతులు పెట్టిస్తాయి.
ఆటల పాటల లోకంలో విహరించే పిల్లలు, దైవ ప్రతిరూపాలు.
కల్లాకపటం లేదు . నిర్మలమైన పసి మనసులు నిజమైన దైవాలు.
అందుకే ఒక సినీకవి "పిల్లలు, దేవుడు చల్లని వారే" అంటాడు. ఇది నిజం.
కొబ్బరాకులతో వారు బూరలు చేస్తారు. ఊదుతూ ఆడతారు.
ఒకచోట నిలబడక చెంగుచెంగున గంతులు వేసే బాల్యం, అపురూపం.
తాటికాయలతో బండ్లు చేస్తారు. నా దృష్టిలో బాలలు, అపర విశ్వకర్మలు.
ఇసుకతో కోటలు కట్టి ,నీటిలో కొట్టుకుపోయినా బాధపడరు. మళ్లీ కడతారు.
నిజమైన జీవన వికాసం అంటే ఇదేనేమో.
బాలలు వేదాంతులు.
వానకు తడవకుండా పెద్దలు ఇళ్లలోకి వెళుతుంటే, ఆనందిస్తారు పిల్లలు.
కాగితం పడవలను నీటిపాయలలో వేసి ప్రయాణం చేయిస్తారు.
చేతులకు రెక్కలు కట్టుకొని పక్షులలా ఎగరాలని తెగ ప్రయత్నాలు చేస్తారు.
అందుకే నేటి హుషారైన బాలలు రేపటి అంతరిక్ష శాస్త్రవేత్తలేమో!
వారి మెదడు ఖాళీ పలక కాదు. అది ఆలోచన నిండిన జ్ఞాన కోశము.
అందులో మొలకెత్తుతాయి రకరకాల ఆలోచనలు. వికసించనీయాలి.

రచన: ముక్కా సత్యనారాయణ
పెనుగంచిప్రోలు, ఎన్టీఆర్ జిల్లా



### తలపుల పరిష్వంగం

(వెన్నెల జల్లులు)

మానసిక ఆరోగ్యము కావాలంటే
కలగాలి ఆలోచనలు,
మంచి జీవనమును పెంపొందించు
అద్భుతమైన యోచనలు,

చక్కని తలపులు యిచ్చునుగ
శాస్త్రీయ విజ్ఞానము,
మక్కువతో ఆలోచించి తగ్గించు గదా
అజ్ఞానము,

విజయపథముకు తీసుకెళ్ళెడి
అపురూపమైన ఆలోచనల
ఆలింగనము!!

## చట్టం సాహితీ లోకం 95814 19999

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి,
చెన్నై

